జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
మంగళవారం
13-01-2026
స్టేట్ న్యూస్
WWW. DASHANEWS. COM

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

❖ అదనపు కలెక్టర్ మాధురి



**దశ, సంగారెడ్డి:** సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖలతో పాటు వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... దేశ గౌరవానికి ప్రతీకగానిలిచేగణతంత్రదినోత్సవాన్నిఘనంగానిర్వహించాల్సిన బాధ్యత ప్రతి శాఖపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నపాటి లోపాలు కూడా తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ పరేడ్, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు సమన్వయంతో సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు తెలిపారు. వేదిక అలంకరణ, సౌండ్ సిస్టమ్, సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటోకాల్ అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఉండాలని, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందించాలని అన్నారు. అలాగే పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర వైద్య పరిస్థితులకు సిద్ధంగా ఉండేందుకు వైద్య సిబ్బందిని, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలు, అర్హతలు, లబ్ధిదారుల ఎంపిక విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాళ్లను రూపొందించాలని అదనపు కలెక్టర్ మాధురి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డీఎస్పీ సత్య గౌడ్, ఆర్డీవో రాజేశ్, ఈడీఎస్సీ కార్పొరేషన్ రామాచారి, సోషల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో పద్మ, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని వసంత కుమారి తోపాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## చైనా మాంజా విక్రయించినా వినియోగించినా చర్యలు

❖ కారేపల్లి ఎస్ఐ గోపి

❖ షాపుల్లో తనిఖీలు చేపట్టిన పోలీసులు

**దశ,కారేపల్లి:** ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా వినియోగించినా వారి పై కఠిన చర్యలు ఉంటాయని కారేపల్లి ఎస్సై గోపి హెచ్చరించారు. కారేపల్లిలోగాలిపటాల దుకాణాల్లో ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..సంక్రాతి పండుగ సందర్భంగా యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైనా మాంజా చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా మనుషులకు పక్షులకు, గాయాలు కావడం జరుగుతుందనీ అన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి : సర్పంచ్ దున్న శ్రీనివాస్



**దశ, నడిగూడెం:** గ్రామంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈనెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం గ్రామంలో పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్న లింగయ్య,దున్న మనీషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజ్,మామిడి రామకృష్ణ, నాగవరపు సరస్వతి రాము, కాసాని శైలజసతీష్,గుండు మహేంద్ర ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ లింగం,గుండు విజయరామారావు, పాతకోట్ల రాము, శ్రీరాముల శ్రీనివాస్, కాసాని శివ కృష్ణ, కిషోర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు డే కేర్ సెంటర్ ని సద్వినియోగం చేసుకోవాలి



**దశ, సూర్యాపేట ప్రతినిధి:** వయోవృద్ధులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డేకేర్(వృద్ధుల ఆనంద నిలయం) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో దివ్యాంగులు వయవృద్ధులు ట్రాంజెండర్స్ సాధికారత శాఖ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రణామం వయోవృద్ధుల డే కేర్ సెంటర్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు నాలుగు గోడల మధ్యలో ఉండకుండా నలుగురితోకలిసికాసేపుకాలక్షేపంచేయడంకోసండెకేర్‌సెంటర్‌ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లో ఆట వస్తువులను న్యూస్ పేపర్లను, స్ఫూర్తి దయకమైన స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు సహకారం అందించడం స్వాగతిస్తున్నామన్నారు.

## యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణ మహోత్సవం



**దశ, యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకొని సోమవారం యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్థానికులు, భక్తులు హాజరైనారు. కొండ క్రింద ఉన్న వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన ఈ గిరి ప్రదర్శన కార్యక్రమం యాదగిరిగుట్ట కొండ చుట్టూ సాగింది. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు చెల్లించుకున్నారు. గిరి ప్రదక్షణ కార్యక్రమం తో యాదగిరిగుట్ట కొండపై భక్తజన సందోహం కనిపించింది.

## ఒప్పంద కార్మికులకు సీఎంపిఎఫ్ ఖాతా పాస్ పుస్తకాల పంపిణీ



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి కార్పొరేట్ ఏరియాలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు సీఎంపిఎఫ్ ఖాతా పాస్ పుస్తకాలను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్1 కే.వంశీధర్ కుసుంభ, సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు అందరూ కూడా సీఎంపిఎఫ్ రికవరీ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలోనూ సిఎంపిఎఫ్ ను విత్ డ్రా చేసుకోవద్దని, క్రమం తప్పకుండా 10 సంవత్సరాలు సిఎంపిఎఫ్ ఉద్యోగుల ఖాతా నందు జమ అయితే వారికి వారి కుటుంభ సభ్యులకు పెన్షన్ సదుపాయం ఉంటుందని, భవిష్యత్తులో ఖాతా నందు ఉన్న మొత్తము ఉద్యోగులు తెలుసుకునే విధంగా నూతన విధానాలను కూడా తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో 202425 సంవత్సరానికి సంబందించిన సిఎంపిఎఫ్ వివరాలను కూడా పాస్ బుక్స్ లో నమోదు చేసి ఇస్తామని తెలిపారు.

జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి.చిరంజీవి, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ వై.వి.ఎల్. వరప్రసాద్, ఎస్ఈ (సివిల్) పి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంపిఎఫ్ నుండి వి.సులోచన, వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఏవి రమేష్ తో పాటు సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు ఉద్యోగులు ఒప్పంద కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజల సేవలో జననేత: సర్పంచ్ హనుమంతరావు



**దశ, కారేపల్లి:** పదవి అంటే అధికారం కాదు, ప్రజలకు సేవ చేసే అవకాశం అని నిరూపిస్తున్నారు. సింగరేణి మండలం బజ్యాతండా నూతన సర్పంచ్ హనుమంతరావు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించడమే కాకుండా, వాటిని స్వయంగా దగ్గరుండి పరిష్కరిస్తూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు. వీధి దీపాల మరమ్మత్తు గత కొన్ని రోజులుగా గ్రామంలోని పలు వీధుల్లో విద్యుత్ దీపాలు వెలగక ప్రజలు పడుతున్న ఇబ్బందులను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. విద్యుత్ సిబ్బందితో కలిసి వీధి దీపాల మరమ్మతు పనులను స్వయంగా పర్యవేక్షించి, తండాలో చీకట్లు తొలగించి వెలుగులు నింపారు. మురికి కాలువల క్లీనింగ్ కేవలం విద్యుత్ సమస్యలే కాకుండా, గ్రామంలోని మురుగు నీటి సమస్యపై కూడా సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించారు. మురికి కాలువల పూడికతీత పనులను వెంటనే ప్రారంభించి, గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. సమస్య ఏదైనా సరే, "పిలవగానే పలుకుతున్న సర్పంచ్" అంటూ స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల మాట: "కొత్త సర్పంచ్ వచ్చిన తర్వాత గ్రామంలో మార్పు కనిపిస్తోంది. చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారు. డ్రైనేజీ పనులు, లైట్ల మరమ్మతులు వేగంగా జరగడం సంతోషంగా ఉంది." ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రావు వార్డు సభ్యులు అజ్మీర శివాలాల్, గుగులోత్ లాలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర సామ్యా నాయక్, గ్రామపంచాయతీ సిబ్బందులు అజ్మీర సుక్య తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యారం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా యూనిఫామ్స్ పంపిణీ



**దశ, కారేపల్లి:** చిన్నారుల విద్యా వికాసానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు అభినందనీయమని సర్పంచ్ భూక్యా పద్మ అన్నారు. సోమవారం మాణిక్యారం పంచాయతీ పరిధిలోని గుడితండా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ భూక్యా పద్మ, ఉప సర్పంచ్ సునీత, మాట్లాడుతూ.. అంగన్వాడీ స్థాయి నుండే పిల్లలకు క్రమశిక్షణ, నాణ్యమైన విద్యను అందించడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమని కొనియాడారు. యూనిఫామ్స్ ధరించడం వల్ల పిల్లల్లో సమానత్వ భావం పెంపొందుతుందని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్ వసంత ఆధ్వర్యంలో జరిగింది. సూపర్వైజర్ గీతాభాయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని మరియు విద్యా వసతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చివరగా గ్రామ పెద్దలు అంగన్వాడీ కేంద్రం పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత, అవార్డు మెంబర్ అజ్మీరా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భజ్యాతండ గ్రామపంచాయతీలో సైడ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



**దశ, కారేపల్లి:** గ్రామా భివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బజ్యాతండ గ్రామ పంచాయితీలో మరో కీలక అడుగు పడింది. సోమవారం నాడు బజ్యాతండ గ్రామంలో R&B (రహదారులు మరియు భవనాల శాఖ) నిధులు 20 లక్షల రూపాయల భారీ అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజ్ (మురికి కాలువ) పనులకు గ్రామ పంచాయితీ సర్పంచ్ వాంకుడోతు హనుమంతరావు శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పథంలో బజ్యాతండ గ్రామంలో మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతరావు మాట్లాడుతూ, గ్రామ ప్రజల సౌకర్యార్థం నాణ్యతతో కూడిన పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నిఈ కార్యక్రమంలో అజ్మీరా హేమ్లా నాయక్, అజ్మీరా సోమ్లా, అజ్మీరనరేన్, అజ్మీరా రవి, ఆంగోత్ శ్యామ్, మాళోత్ రాందాస్, అజ్మీర సామ్య, అజ్మీరా శంకర్, అజ్మీర సురేష్, గుగూలోత్ లాలీ, గుగూలోత్ భద్రు, మరియు గ్రామంలోని వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందుకున్న మోతె రాజిరెడ్డి



**దశ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్ లో 2025 వ సంవత్సరంలో 3 సార్లు మొత్తంగా 31 వ సారి రక్తధానము చేయడమే కాకుండా రక్తం అవసరం ఉన్నదని తెలియజేయగానే సకాలంలో స్పదించి రక్తాన్ని ఏర్పాటు చేయడంలో కృషి చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మోతె రాజిరెడ్డి జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందుకున్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో (ఐవిఎఫ్) స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తాన్ని అందేలా చూసి ప్రాణాలను కాపాడతానని, యువతలో అవేర్నెస్ తీసుకొచ్చేలా బ్లడ్ క్యాంపు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్ లు, పరుశ వెంకటరమణ, గంప ప్రసాద్ తదితరులు పాల్గొని మోతె రాజిరెడ్డిని అభినందించారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద మహిళలకు ఉచిత సిలిండర్ల పంపిణీ



**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్ లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్య భద్రత, ఆర్థిక అభివృద్ధి చేయుత బిజెపి లక్ష్యంమని ఈ అవకాశాన్ని మండలంలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి,మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, సీనియర్ నాయకులు సల్ల సత్యం రెడ్డి, బోనాల సాయికుమార్,వార్డు మెంబర్ బొల్లు రాజకుమార్, తాళ్లపల్లి రవి గౌడ్,బొల్లు రవి, మల్లేశం, రాములు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.